

# స్లీపర్ కోచ్‌లో చిద్విలాసం

— కోనేరు రాజబాబు

విజయవాడ నుండి తిరుపతి వెళ్ళే తిరుమల ఎక్స్‌ప్రెస్ నిండు గర్భవతిలా ఒకటి 'ఎ' ప్లాటుఫారం వదిలింది. భక్తులంతా ఒక్కసారి "ఏడుకొండల వాడా గోవిందా గోవింద... ఆపదమొక్కులవాడా గోవిందా!" అని అరిచారు-

స్లీపర్ కోచ్ అంతా పెళ్ళయిన జంటలతో, పెళ్ళి చేసుకొనేందుకు వెళ్ళే జంటలతో నిండి వుంది - ఎలక్షనులో నిలబడేందుకు పార్టీ టిక్కెట్టు లభిస్తుందో లేదో అని కొందరు ఆలోచిస్తుంటే, తొందరగా అందరూ నిద్రపోతే ఒంటరిగా ఊసు లాడుకోవచ్చని కొత్త జంటలు ఎదురు చూస్తున్నారు. దూరం నుంచి వచ్చిన ప్రయాణీకులు ఇంటి నుంచి తెచ్చుకున్న పులిహోర పొట్లాలు ఊడదీస్తున్నారు తినేందుకు. ఒక ఇల్లాలు కొండ మీద వున్న కనకదుర్గతల్లికి నమస్కారాలు పెడుతోంది.

మరొక పెద్దాయన సామానులన్నీ సర్దుకొంటూ లెక్క పెట్టుకొంటున్నాడు. పక్క సీట్లో కూర్చున్న స్థూలకాయుడు ఒక డజను అరటి పండ్లు పక్కన పెట్టుకొని ఒక్కొక్కటే తింటూ తొక్కలు కృష్ణ నదిలోకి వదలుతున్నాడు. మరొక బెర్తులో వున్న బడా కాంట్రాక్టరుగారు లాభించిన కాంట్రాక్టులో దేవుని వంతు ఎంతో మరొకసారి కేలిక్యులేటరు మీద లెక్క కడుతున్నాడు. ఒక తల్లి ఏడ్చే చంటి బిడ్డకు సీసాతో పాలుపడుతోంది. మరొక లాల్చీ పెద్దాయన సాయంకాలం ఎడిషన్ పేపరు చదవటంలో నిమగ్నమై పోయాడు. నల్లకోటు ధరించిన టిటిఇ మాత్రం వరుసగా టిక్కెట్లు చెక్ చేసుకుంటూ "మీ సామాను భద్రంగా వుంచుకోండి. మీ నగలు జాగ్రత్త!" అంటూ సూచనలిస్తూ ముందుకు సాగిపోతున్నాడు. ఆ మాటలు విన్న ఒక యువతి మెడ నిండా ధరించిన నగల్ని ఒక్కసారి చేత్తో తడుముకొని చీర చెంగు మెడ నిండా కప్పుకొంది. పేపరు చదువుతున్న పెద్దాయన కళ్ళజోడు తీస్తూ, పేపరు బెర్తు మీద పడేస్తూ "ఈ దేశం ఇక బాగుపడదండీ" అంటూ సీరియస్‌గా మొఖం పెట్టాడు. అందరూ ఆ మాటలు విని విస్తుపోయి ఆయన వంక ఒక్కసారి చూశారు.

"ఎలా బాగు పడుతుందండీ? సంవత్సరానికొకసారి ఎలక్షన్లు, ప్రతిసారీ కొన్ని వేల కోట్ల ఖర్చు, అప్పులు అప్పులుగానే వున్నాయి. ఇంకా అప్పులు తెస్తూనే వున్నాం. ఇంకెలా బాగు పడుతుందండీ ఈ దేశం?" అంటూ కొశ్చన్ మార్కు మొహం పెట్టాడు మళ్ళీ. మిగతా వారంతా శ్రోతలుగా మిగిలి పోయారు.

"ఈ పేపరు చూడండి - ఎక్కడ చూసినా లూటీలు, మాన భంగాలు, హత్యలు, రైలు స్టేషన్లు తగల బెట్టటం - రామ రామ! ఇది మానవత్వమా చెప్పండి? పంజాబులో ఒక్కడైనా చనిపోయాడని రాయని పేపరేమైనా వుంటే ఇవ్వండి చూద్దాం" అంటూ అందరి వంకా ఒక్కసారి చూశాడు లాల్చీ పెద్దాయన. ఆఖరి అరటి పండు తింటున్న స్థూలకాయుడు "మీ మాట అక్షరాలా నిజం" అన్నాడు.

"దీనికి కారణమేమంటారు?" సామాను సర్దటం పూర్తి చేసిన పంతులుగారు అడిగారు.

"రాజకీయ నాయకుల స్వార్థం - ప్రజల అజ్ఞానం. అరాచక శక్తుల్ని అడ్డమైన పనులకూ వుపయోగించుకొని తరువాత వాళ్ళను అదుపులో పెట్టడం సాధ్యమా చెప్పండి - అసలు నన్నడిగితే ఓటు విలువ తెలియని వాళ్ళకు ఓటు హక్కు ఇవ్వడమే తప్పు- ఓటంటే సారా బుడ్డీ కాదు - నోట్ల కట్టా కాదు - దేశ భవిష్యత్తును తేల్చే ఆటంబాంబులాంటి ఆయుధం"

"మా బాగా సెలవిచ్చారు" అన్నాడు స్థూలకాయుడు అరటి పళ్ళ తరువాత జంతికలు ఒకొక్కటే నములుతూ.

"ఇంతెందుకండీ! స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు కావొస్తున్నా ఆడది ఒంటరిగా బయటకు వెళ్ళి క్షేమంగా ఇంటికి తిరిగి వస్తుందన్న నమ్మకం వుందా చెప్పండి. ఈ పేపరు చూడండి. అయిదు సంవత్సరాల పసికందు మీద అత్యాచారమట" మళ్ళీ లాల్చీ పెద్దాయనే అన్నాడు.

"ఘోరం - పాపం!" అరిచాడు స్థూలకాయుడు.

"అటువంటి వాళ్ళకు పుట్టగతులుండవండీ" పంతులు గారు తన ఆవేదన వెలిబుచ్చారు.

"నన్నడిగితే అటువంటి వాళ్ళను అక్కడికక్కడ కాల్చి పారెయ్యాలండీ మళ్ళీ అలాంటి పని ఎవ్వరూ చెయ్యకుండా" అన్నాడు లాల్చీ పెద్దా

19-7-91 ఆంధ్రజ్యోతి వారపత్రిక




■ **రేప్**

"డాక్టరుగారూ, పెళ్ళయి మూడే ళ్ళయినా మాకు పిల్లలు పుట్టలేదు"

"మీ ఆయన నిన్ను రేప్ చేశాడా"

"మా ఆయన నన్ను రేప్ చెయ్యడ మేంటండీ"

"పాపం. నువ్వు తెలుగు సినిమాలు చూస్తున్నట్లు లేదు. పెళ్ళయి ఎన్ని సంవత్సరాలు కాపురం చేస్తున్నా పిల్లలు పుట్టక పోవచ్చు. కాని పెళ్ళయినా కాకపోయినా ఒకసారి రేప్ చేయ బడితే మాత్రం తప్పక పిల్లలు పుట్టాల్సిందే. నా ఫీజు యాభయి రూపాయిలిచ్చి వెళ్ళు.

■ **దూరదర్శన్ జవాబులు**

"క్రిందటి నెల 18వ తేదీన మనం. ప్రసారం చేసిన కప్పల తక్కెడ నాటకం చాలా బాగుంది. నటీ నటులు చాలా బాగా నటించారు. హావ భావ ప్రకటన, సంభాషణలు చాలా సహజంగా వున్నాయి. వారికి మంచి భవిష్యత్తు వున్నదని, ఆ నాటకంలో నటించిన నటీ నటులు వ్రాస్తున్నారు"

■ **వారానికొకసారే**

"వారానికోసారే తాగుతానని ఒట్టెట్టు కున్నావు గందా మరి రోజూ తాగుతున్నావేటి మావా"

"నాను మాట తప్పనే సీతాలూ. మొన్న సోమవారానికొకసారి, నిన్న మంగళవారాని కొకసారి, యియ్యాల బుధవారానికొక సారి మాత్రమే తాగా"

■ **లాటరీ**

"మీకు లాటరీలో అయిదు లక్షలు వచ్చాయి కదా. డబ్బు చేతికి రాగానే మొట్ట మొదట ఏం చేద్దామనుకుంటున్నారు?"

"సైకిలు సీటు చిరిగి పోయి సంవత్సరం అయింది. అలాగే గడుపుకుంటున్నాను. డబ్బురాగానే ముందా సీటు కుట్టిస్తాను"

- వి.వి. సీతారామదాస్, గుంటూరు

యన.

"ఏమైనా బ్రహ్మంగారు చెప్పినట్టుగా పాపం బద్దలయ్యే రోజు దగ్గర్లో పడింది బాబూ" అంటూ తన మనసులోని మాట బయట పెట్టింది ఎదురు బెర్తులో కూర్చున్న మామ్మ గారు.

"మీరెన్నన్నా చెప్పండి. ఏ ప్రభుత్వం వచ్చినా చెయ్యగలిగిందేమీ లేదు యిప్పుడు- ఆ ఏడు కొండల వాడే ఏదైనా దారి చూపాలి" అంటూ భగవంతుని మీద పెద్ద భారం మోపాడు మరొక వెంట్రుకలు నెరిసిన పెద్దాయన.

ఈ సంభాషణంతా తమకు పట్టనట్టు పెళ్ళికి వెడుతున్న పెద్దలు కొందరు పేకాటలో మునిగి పోయారు. పెళ్ళయిన జంటలు, పెళ్ళి కావలసిన జంటలు కిటికీల దగ్గర చేరి ముచ్చటలాడుకుంటు న్నారు. వారినిబ్బంది పెట్టడం ఇష్టంలేక కొందరు బలవంతాన నిద్రకుపక్రమించారు. కట్నం ఎందుకు తీసుకోవలసి వచ్చిందో కొత్త పెళ్ళి కొడుకొకాయన భార్యకు తన బాధ్యతల గురించి వివరిస్తున్నాడు. మరొక కిటికీ వద్ద వున్న పెళ్ళి కొడుకు పండుగకు ఏ లాంఛనాలు వస్తాయో మాటల్లో భార్య దగ్గర మంచి సమాచారం సేక రిస్తున్నాడు. తల్లిదండ్రులకు యిష్టం లేకుండా తిరుమలేశుని సన్నిధిలో ఏకం కావాలని వెడుతున్న జంట మాత్రం తమ భవిష్యత్తు గురించి, బ్రతికే మార్గాల గురించి అన్వేషిస్తున్నారు. చిలక పచ్చ లంగా మాచింగ్ పరికిణీలో చలాకీగా తిరుగుతున్న అమ్మాయి మాత్రం సోడా గ్లాసు కళ్ళద్దాలు పెట్టుకున్న బావగారి మీద తెగ జోకులు వేస్తోంది. మరదలు వేసే జోకులకు అల్లుడుగారు ఎక్కడ అలుగుతారోనని పెళ్ళి కూతురు అమ్మగారు చిన్న కూతురు వంక కళ్ళెర్ర జేసి చూస్తున్నారు. స్థూలకాయుడు మాత్రం జంతికలతో ఇంకా కుస్తీ పడుతూనే వున్నాడు.

"తెనాలి ఎప్పుడు వస్తుంది బాబూ" అడి గాడు స్థూలకాయుడు పక్కాయన్ని.

"ఏం! ఇంకేమన్నా తినేందుకు కొనుక్కో వాలా?" పక్కాయన ఎదురు ప్రశ్న-

"కాదండీ! మంచి నీళ్ళు తాగి పడుకుందా మని" స్థూలకాయుని సమాధానం.

"మీది పై బెర్తా?" పక్కాయన ప్రశ్న-

దానికి 'ఔ'నని స్థూలకాయుని సమాధానం.

పక్కాయన గుండెల్లో రాయి పడింది. ఈయనగారు పై బెర్తులో పడుకొంటే అది విరగకుండా, తన మీద పడకుండా వుంటుందా? అన్న అనుమానం కలిగింది.

"అయ్యా భీమారావు గారూ! తమ పేరు ఛార్టులో చూశాలెండి. తమరు క్రింద బెర్తు తీసుకుంటే నేను పై బెర్తులో పడుకుంటాను"

"అంతకన్నానా బాబూ - రైల్వే వారు చేసిన పనికి మీరు నన్ను రక్షించారు" అన్నాడు స్థూల కాయుడు.

'కాదు- అక్షరాలా మీరే నన్ను రక్షించారు" అనుకొన్నాడు పక్కాయన.

"ఈ ఎలక్షనులో ఓటు ఎవరికి వేస్తే మంచి దంటారూ?" పంతులు గారు లాల్చీ పెద్దాయన్ని అడిగారు.

"మీ మనసుకి నచ్చిన వాడికి వెయ్యండి. ఎవరైనా కులం పేరెత్తితే బయటకు గెంటండి. మతం పేరెత్తితే మైలు దూరాన వుంచండి. అవినీతిపరుడైతే అసలు తలుపులు మూసె య్యండి" అంటూ విజయం తనదే అన్నట్లు అందరి వంకా విజయ గర్వంతో చూశాడు లాల్చీ పెద్దాయన.

ఈ మాటలకు ఎదురు బెర్త్‌లో పైన పడు కున్న కుర్రవాడు మాత్రం "అలా అయితే ఈ సంవత్సరానికి మీ ఓటు మురిగిపోయినట్టే" అన్న మాటలు కొంత మందైనా విన్నారు.

"అభ్యర్థి గుణగణాలు తెలుసుకొని ఓటె య్యండి. మీరే కులమో నాకు తెలియదు. వాదే మతమో మీకు తెలియదు. కానీ ఒక తల్లి బిడ్డలంలా ఈ స్లీపర్ కోచ్‌లో కలిసి ప్రయాణి స్తున్నాం- ఈ సామరస్యమే దేశంలో కావాలండీ" అన్నాడు మళ్ళీ.

బండి వచ్చి తెనాలి స్టేషనులో ఆగింది. స్థూలకాయుడు ఆదరా బాదరా బండి దిగి ఏకంగా పంపుకు నోరు తగిలించాడు. టిటిఇ కంపార్ట్‌మెంట్‌లో చెకింగ్ ముగించుకొని "ఇక ఈ పెట్టెలో తిరుపతి వరకూ దిగేవారు లేరు. తలుపులు మూసుకోండి" అని చెప్పి వేరొక పెట్టె లోకి వెళ్ళిపోయాడు.

బండి తెనాలి స్టేషను కదిలింది.

పేకాటలో డబ్బులు పోగొట్టుకుంటున్న కాబోయే భర్త వంక జాలిగా ఓరగా చూస్తోంది ఒక నవ వధువు. మిడిల్ బెర్త్‌లో పడుకొన్న నిరుద్యోగి

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

అయిన ఓ ఇంజనీరు ఎదురుగా పై బెర్త్‌లో పడుకొన్న తిరుపతిలో మెడిసన్ ఫైనల్ చదువుతున్న అమ్మాయి వంక దొంగ చూపులు చూస్తూ 'పెళ్ళంటూ చేసుకొంటే ఇలాంటి అమ్మాయినే చేసుకోవాలి' అని ఊహాలోకంలో విహరిస్తున్నాడు. అమ్మాయి మాత్రం చదువుతున్న ఇంగ్లీషు నవలలోని హీరో హీరోచితాలకు సంబరపడిపోతూ కనురెప్ప కూడా వెయ్యకుండా చక చకా పేజీలు తిరగేస్తోంది.

రైలు మాత్రం 'చిక్ చిక్'మంటూ ముందుకు సాగిపోతోంది — రైలు కూతతో పోటీ పడుతూ స్థూలకాయుడు భీమారావు గురక పెట్టడం మొదలుపెట్టాడు. గల్ఫ్ యుద్ధం లాంటి ప్రమాదమేదో సంభవించినట్టుగా కొంతమంది స్త్రీలు, చంటి పిల్లలు అమాంతం లేచి కూర్చున్నారు. కానీ ఆయన మాత్రం తన మామూలు ధోరణిలో సప్తస్వరాలను పలికిస్తూ హాయిగా నిద్రపోతున్నారు.

ఒక యువకుడు బాత్‌రూం వైపు వెడుతూ లాల్చీ పెద్దాయన దగ్గర ఆగి —

"నమస్కారం సార్! బాగున్నారా?" అంటూ ఆప్యాయంగా పలుకరించాడు—

"అంతా ఆ ఏడుకొండలవాడి దయ బాబూ—" అంటూ పెద్దాయన ప్రతినమస్కారం చేశాడు—

"నేను మీకు గుర్తున్నానో లేదో క్రితం సారి తిరుపతి వచ్చినప్పుడు మీరే నాకు అన్నివిధాలా సాయం చేశారు — ఆ రోజు మీరు లేకపోతే చాలా ఇబ్బంది పడేవాళ్ళం — రూములు ఇప్పించారు - చిటికెలో దర్శనం చేయించారు - మా చెల్లెలి పెళ్ళి ఘనంగా మీ దయవల్ల జరిగిపోయింది సార్" అన్నాడు ఆ యువకుడు—

"పది మందికి సాయం చెయ్యడంలో ఉన్న తృప్తి మరెందులోనూ వుండదు బాబూ — వాళ్ళు కులాసాగా వున్నారా బాబూ?"

"వాళ్ళిప్పుడు విశాఖపట్టణంలో వుంటున్నారు సార్. నేను పక్క 'బే'లో 16వ నంబరు బెర్తులో వున్నాను. మీద దయవల్ల మేమంతా కులాసాగా వున్నాం" అంటూ యువకుడు వెళ్ళి నాలుగు చక్రకేళీ పళ్ళు, ఒక ద్రాక్ష పళ్ళ గుత్తి తెచ్చి లాల్చీ పెద్దాయనకిచ్చాడు.

"ఎందుకు బాబూ ఇవి? రాత్రిపూట నేనేమీ తినను" అంటూ పక్కన పెట్టాడు.

"మీ మేనల్లుడుగారు ఇంకా అక్కడే వున్నారా సార్" అడిగాడు యువకుడు —

"అవును బాబూ! బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి రమ్మని ఒకటే గొడవ చేస్తూ రెండు, మూడు ఉత్తరాలు వ్రాశాడు — అందుకే ..." సమాధాన మిచ్చాడు పెద్దాయన.

"చాలా మంచి మనిషి సార్ — అన్ని విధాలా సాయం చేశారు — బండి దిగిన తరువాత మిమ్మల్ని కలుస్తాను సార్" అంటూ యువకుడు బాత్‌రూం వైపు దారి తీశాడు—

ఈ సంభాషణంతా విన్న పంతులుగారు "మీ మేనల్లుడుగారు ఏం చేస్తారక్కడ?" అని అడిగారు—

"వాడు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరండీ—"

"మీరు అన్యథా భావించకుండా వుంటే మాకు చిన్న సాయం చెయ్యాలి. అనుకోకుండా అమ్మాయి పెళ్ళి ఖాయం చేసుకున్నాము. తిరుపతి ముందుగా వెళ్ళి ప్రయత్నాలు చేసుకొనే టైం కూడా లేకపోయింది — మీరు కాస్త..." అంటూ పంతులుగారు నసగడం మొదలుపెట్టారు.

అర్థం చేసుకొన్న లాల్చీ పెద్దాయన —

"పంతులుగారూ! మీరు నిశ్చింతంగా ఉండండి — నేను మావాడి ఇంట్లో దిగినా వాడు నా కోసం ఒక రూము బుక్ చేసి పెడతారు — మీరు దాన్ని ఉపయోగించుకోవచ్చు — ఇక మిగతా విషయాలంటారా, వాడు ఒక్క మాట చెప్తే అక్కడ మీకు జరగనిదేముంటుంది చెప్పండి.

మీకు డబ్బుగా సాయం చెయ్యలేనుకాని మాట సాయం అందునా పెళ్ళివిషయంలో చెయ్యకపోతే మానవత్వం యేముంటుంది చెప్పండి?" అంటూ భరోసా యిచ్చాడు - పంతులుగారి బరువు తీరినట్టయింది. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లయింది. ఇంతలో పంతులుగారి భార్య వచ్చి "ఏమండీ! సామాన్లన్నీ వచ్చాయిగా" అంటూ ఆరా తీసింది.

"అన్నీ వచ్చాయి - పైన రూములు విషయం కూడా బాధలేదు - ఇదిగో వీరి మేనల్లుడే అక్కడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు" అని లాల్చీ పెద్దాయనను భార్యకు పరిచయం చేశాడు పంతులు -

"నమస్కారం బాబాయిగారూ"

"ఫరవాలేదమ్మా - మీ అమ్మాయి పెళ్ళి మేమంతా దగ్గరుండి దివ్యంగా జరిపిస్తాం. మీరు నగలు పెట్టుకొని ఆదమరపుగా వుండకండి - ఈ మధ్య కిటికీనుంచి నగలు లాగేస్తున్నారు దొంగలు - మన వాళ్ళందరికీ చెప్పమ్మా, ఆడవాళ్ళను కిటికీల వద్ద కూర్చోవద్దని" సలహా యిచ్చాడు.

"అలాగే బాబాయిగారూ!" అంటూ ఆమె ఆడవాళ్ళ కేబిన్‌లోకి వెళ్ళిపోయింది.

బండి మరింత వేగాన్ని పుంజుకుంది. చిన్నా పెద్దా స్టేషనులు రైలు ధాటికి తట్టుకోలేక వెనక్కు పరుగెత్తుతున్నాయ్ - ఎదురు బెర్తులోనుండి వాడి బాణాలు విసురుతున్న నిరుద్యోగ ఇంజనీరు గారి బారికి తట్టుకోలేక మెడిసిన్ అమ్మాయి నిండా ముసుగుపెట్టుకుంది. కొత్త పెళ్ళికూతు రొకనిడ తెలియని మైకంలో భర్త ఒడిలో నిదురించింది.

పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న వాళ్ళు ఎలాగో మేకప్ చేసుకోవాలనీ, గెలిచే వారు తమకు వాతావరణం అనుకూలంగా వుందనీ ఇంకా ఆడుతూనే వున్నారు. ప్రయాణ బడలికతో అంతా నిద్రలో మునిగిపోయారు. కళ్ళు తెరచేసరికి బండి తిరుపతి స్టేషనులో ఆగింది. భక్తులంతా ఒక్కసారి 'గోవిందా, గోవింద' అంటున్నారు.

మైకులో నుంచి రైల్వే వారు "మీ సామాను జాగ్రత్త - మీ నగలు జాగ్రత్త - తెలియని వారిని నమ్మకండి" అంటూ చెబుతూనే వున్నారు.

పంతులుగారు లేచి సామాను లెక్కబెట్టుకుంటున్నారు -


"బాబోయ్! నా పెట్టె - పెళ్ళి తాలూకు నగలూ డబ్బూ అందులోనే వున్నాయ్" అరిచారు పంతులుగారు. అంతా చేరారు. మొత్తం పెట్టంతా వెదికారు-

పెట్టె ఎక్కడా కనిపించలేదు. ఎదురుగా బెర్తులో లాల్చీ పెద్దాయనలేడు. పరుగెత్తికెళ్ళి 16వ నంబరు బెర్తులో కుర్రాడి కోసం వెదికారు. అతను బిట్రగుంటలోనే దిగిపోయాడని చెప్పారు. వాళ్ళ ప్లాను అందరికీ అర్థమైంది.

పంతులుగారి కాళ్ళు చల్లబడ్డాయ్-

నీతి కబుర్లు చెప్పిన పెద్దాయన వట్టేటు ముంచాడని తెలిసిపోయింది.

పంతులుగారికి ఏమి చేసేందుకూ తోచక నెత్తిన చేతులు పెట్టుకొని ప్లాటుఫారంమీద చతికిల పడ్డాడు. ●




"ఈ ఆవకాయ జాడి మడిగా మీ మనవరాలికి పార్శిలు పంపడానికి వీలు లేదు బామ్మగారూ. మా పోస్టుమన్లు మడికట్టుకుని ఉత్తరాలు పంచరు. పైగా ఆ నూనెతో మా తక్కిన ఉత్తరాలు పాడవుతాయి."

—వి.వి.సీతారామ్‌దాస్